# చిట్టిబూర్లు

శివరామయ్యకి చిట్టిబూర్లంటే మహా యిష్టం. అవంటే పడి చచ్చిపోతా నంటాడు. సీతమ్మ వోకపట్టాన చిట్టిబూర్లు చెయ్యదు. అందుకే శివరామయ్య మొత్తుకుంటాడు.

'ఆ, అస్తమానం చిట్టిబూర్లే - బుగ్గలాడించుకుతిందురుగాని...'

అతడి కొళ్ళమండింది. 'అయితే చెయ్యవా?' తీవ్రంగానే అడిగేడుగాని అందులో దీనత్వం యెక్కువుంది. అసలా చిట్టిబూర్ల ప్రమేయం రాగానే అతని నోరూరిపోతుంది.

'నాచాత కాదండీ, మీ రేమనుకున్నా సరే. అసలే పిల్లల్తో చస్తూంటే—మీ కింత పసరు జాలైనా లేదు...'

'నాకు తినాల్నుందోయ్...' జాలిగా అన్నాడు.

'ఉంటుంది — ఎవరైనా పెడితే నాకూ వుంది తేరగా తినాల్ని... ఆ వెధవ చిట్టిబూర్లు నూనెజంయని పీలుస్తాయి. కిందటి నెల అప్పలస్వామి కెంతైందో తెలుసా...'

'అయితే! మా అత్తవారి సొమ్మేం పోలేదు...' ఉరిమేడు వుక్రోషంతో.

'అమ్మా-చిట్టిబూర్లు చెయ్యవా?......' మూడోది మూడేళ్ళపిల్ల పద్మ అడిగింది.

'అమ్మ చెయ్యవా...' రెండోది ఐదేళ్ళ చంపకూడాశ్రుతి కలిపింది.

పెద్దది రజని అమ్మ మన స్తత్వం కనిపెడుతూంది, అమ్మ నెగ్గుతుందా నాన్నగారు నెగ్గుతారా అని...

'అయితే ఇవాళ చిట్టిబూర్లు చేస్తావా చెయ్యవా...' కచ్చితంగా అడిగేడు శివరామయ్య కాఫీ తాగబోతూ. గడియారం ఒంటిగంటన్నర కొట్టింది. చిట్టిబూర్లకోసం తహ తహ హెచ్చిపోతూంది...

'నేను చెయ్యలేనుబాబూ...' నాలుగో పిల్ల చంటిదాన్ని చంకేసుకు లేచింది సీతమ్మ.

'మూడుమూళ్ళాళ్ళకీ చిట్టిబూర్లు-అయినా చిన్న పిల్లల్లా ఇంత జిహ్వ చపలత్వంకూడదు- అవి నూనె వ్రరుక పీలుస్తాయి-బాబుగారికి వేరుసెనగనూనెలు, రిఫైనాయిల్సు పడవైరి. నువ్వులనూనె ధర నానాటికీ మలేరియా జ్వరం టెంపరేచర్ లా పెరిగిపోతూంది... ...నలుగురాడపిల్లలున్నవాళ్ళిలా దుబారా చేసేస్తే...'

'ఇక చాలేనీ వుపన్యాసం - నాకు చిట్టిబూర్లు నువ్వుచేసి పెట్టక్కర్లేదు. నీపాటి జ్ఞానం నాకూ వుంది. ఏదో రెండు చిట్టిబూర్లు చెయ్యమంటే పొదుపుగురించి ఇన్సూరెన్సు ఏజెంటులా లెక్చరు దంచుతూంది...' అతను కాఫీ వొదిలి వంటింటి వేపు జోరుగా వెళ్ళేడు...

'నేను చెయ్యలేనండీ-నన్ను చీల్చినా సరే-నా కోపిక లేదు...'

'అమ్మ- చిట్టిబూర్లుచెయ్యవూ-వూం... చిట్టి బూర్లుకావాలి...' పద్మ గునిసింది.

'చాల్లే - కోయ్మ్మయ్! మూడు మూళ్ళాళ్ళకీ మాలుగుతూ చిట్టి బూరుకావాల్ట - ముండకానా...' చళ్ళున చరిచింది. పద్మ బావురుమంది. ఈలోగా చంటిదిపాకారుతూ వెళ్ళి శివరామయ్య కాఫీగిన్నె యెత్తి తాగబోయి వొలకపోసింది. వేడి కాఫీమీదపడి గుక్కపటి యేడుపు లంకించుకుంది.

అంగర వెంకటకృష్ణారావు

'ఛీ ఛీ ఛీ! ఇంతకంటె ఛావు మేలు. రెండు చిట్టి గార్ల కోసం పెద్ద రాద్ధాంతం అవుతూంది. జహ దేవరా! ఇహ చిట్టిబూర్లు వూసెత్తితే ఖండాలుడి కొడుకు.' అతను రుసరుస లాడుతూ వెళ్ళిపోయేడు. ఇలు నిశ్శబ్దం.

శివరామయ్య ఆఫీసులో పనిచేస్తున్నాడన్న మాటేగాని అతని మనసు అతలాకుతలం అయిపోతూంది. చిట్టిబూర్లంటే తన కెంతయిష్టమో సీతకు తెలుసు. ఆ మనిషికి అంత పట్టుదలా. కన్నవారు గొప్పవాళ్ళైతే యెవరికెక్కువ! వాళ్ళగొప్ప వాళ్ళది. మన గొప్ప మనది...అతనుకుక్కుపోతున్నాడు.

ఆఫీసరు పిలిచాడు: 'ఏమండోయ్! శివరామయ్యగారూ...ఇది మూడో వుత్తరం కరక్టు చేస్తున్నా. ఏమిటి వాక్యాలకు వాక్యాలే వొదిలేస్తున్నారు...ఒంట్లో బాగు లేదా...'


'ఆ...కొంచెం ఫీవరిష్‌గా వుందండీ...'

'ఇంటికెళ్ళి రెస్టు తీసుకుంటారా...'

'పరవాలేదండీ - అదే సర్దుకుంటుంది-' ఒచ్చి సీటులో కూచున్నాడు.

'అయినా ఆడదానికంత పట్టుండకూడదు. ఏదైనా పనిచెయ్యవవొచ్చు. కానిపనికి చెయ్యాలి. అది సరసం అనిపించుకుంటుంది. అబ్బే. అదిలేదే! చెయ్యనంటే చెయ్యదు! గిజాముస్నా అంతే- ఆడదానికంత పొమ్మస్నయితే సంసారం చట్టుబండలైనట్టే-పైగా పిల్లల్ని కొట్టుకోడాలు! చాతకాని పెద్దమ్మ- అయినా యీ వెధవ చిట్టిబూర్ల నాపిరిగొట్టుతనం నాకెందుకుండాలి...' దుఃఖం వుకుకుబోతునం, చిట్టిబూర్లమీద అధికం అవుతున్న వ్యామోహం కడుపులో చెయ్యెట్టి కెలుకుతూంటే మూగన్నుగా అనుకుంటున్నాడు శివరామయ్య...

అయిదుగంటలవనీ చెప్తా, చెప్తా-వెళ్ళి చిట్టిబూర్లెందుకు చెయ్యదో కనుక్కుంటా. ఇంట్లో మగాడన్నవాడికి ఆమాత్రం హక్కు లేదా...చెయ్యకపోతే యీ రాత్రి నిరశన

అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో మాచే తయారుచేయబడిన యినుపపెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు రాకులు సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్రదేశపు ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.

ఆంధ్రసేఫ్ కంపెని,

షో రూము: సరస్వతీటాకీస్ రోడ్, విజయవాడ-1.

వర్కుషాపు: మునిసిపల్ ఆఫీసురోడ్, విజయవాడ-1.

బ్రాంచి: ప్రకాశంరోడ్ - విజయవాడ-2.

ఆంధ్రదేశ ముఖ్యపట్టణములలో సేల్సుఏజంటు కావలెను. వివరములకు వ్రాయండి

# ★ చిట్టిబూరెలు ★

వ్రతం పడతా...హుం!'

తిరిగి నిస్సహాయత ఆవరించింది. 'ఛీ! ఇంటి కెమోహంతో వదతా. ఈ పట్నాన వసించియే వారి ద్వారమో పారిపో వాలి. దాంతో అమ్మగారికి తెలిసొస్తుంది...'

వాచీముల్లు టిక్కుటిక్కుమని నడిచి పోతూంది. మనస్సు గట్టుమీదపడిన చేపలా కొట్టుకుంటూంది. ఆఫీసు డ్రాయరు తాళాలువేసి యెవ్వరికీ గుడ్‌నైట్ చెప్ప కుండా యింటిముఖంపట్టేడు దేవురించుకు పోతూన్న కడుపుతో శివరామయ్య.

వీధితలుపు తోయ్యగానే పిండివంట వాసనేస్తూంది. ఎదురుగుండా వరండాలో అతని వొదినగారు కుంపటిముందు కూచుని యేవో వేపుతున్నారు, తిన్నగావెళ్ళి గదిలో కుర్చీమీద కూలబడ్డాడు.

మరునిముషం పద్మ వచ్చింది. 'నాన్నారూ, చిట్టిబూరు–ఇవిగో–దొడ్డమ్మ చేస్తూంది–! పద్మ పిడికిట్లో నాలుగు చిట్టి బూరులున్నాయి. ఒకటి తింటూంది...

'ఆహా...చిట్టిబూర్లా...బాగున్నాయా? తినమ్మా...' అతడికి కడుపులో గాభరా, నోట్లో నీరు. ఇంతలో రెండోకూతురు యుడంచేత్తో పరికిణీ యెగదీసుకుంటూ సీత చేత్తో చిన్నపళ్లెంలో చిట్టిబూర్లతో వచ్చింది...

'ఓహో...నువ్వూ తింటున్నావేంటి! తినమ్మ తినూ...' వరండామీంచి భార్య నవ్వు వినపడింది.

'డామ్‌రాస్కల్! నవ్వుతూంది. వాళ్ళింటే. నేనేం చిట్టిబూర కోసం వాచి పోయేనా...అయినా యింకా పంపించడం లేదేం చెప్మా...వదినెగారు చిట్టిబూర్లు చెయ్యడంలో అందవేసినచెయ్యి. మరీ యెఱ్ఱగా వేగిపోకుండా, పచ్చిపచ్చిగా వుండకుండా, అన్నీ వొకేముదురు గోధుమ రంగులో దోరగావేగి కొండవుసిరి కాయ సైజులో వుంటాయి. అవును అంతా సీతలా వుంటారా. ఆవిడకు నామీద యెంతో అభి మానం. ఇదిగో! ఇంట్లో వుందికదూ అచ్చాణీ. ఉరిపోసుకుంటానంటే చేసిందా. పాపం చెల్లెలు చెప్పగానే చేసివుంటారు. అయినా యీ భార్యలు భర్తల్ని పెట్టే పాట్లకు అంతులేదు. ప్రపంచ పీడితభర్తల సంఘంవొకటి స్థాపించాలి......అయినా యింకా పంపరేం చిటిబూర్లు - కొంపతీసి యీ సీతిగాని మొదటివాయలు మింగేస్తోంది కామోసు...

ఇంతలో పెద్దమ్మాయి పెద్దపళ్ళెంనిండా చిట్టిబూర్లు తెచ్చి తండ్రికిచ్చింది. పళ్ళెం ముందుకు రావడమే తడువుగా అతడుపక్ర మించేడు. భడ వేడిగావున్నాయి. పళ్ళు జివ్వుమంటున్నాయి. కళ్లంట నీళ్ళొస్తు న్నాయి. వుబలాటంగా తింటున్నాడు.


ఇంతలో నెమ్మదిగా అడుగులేసుకుంటూ వచ్చేరు వదినెగారు.

'ఎలావున్నాయి?'

'బ్రహ్మాండంగావున్నాయి. చాలాబాగు న్నాయి...' వేడి చిట్టిబూర్లు నవులుతూ ఆపసోపాలుపడుతూ లేనినవ్వుతో తెగ పొగుడుతున్నాడు. కిటికీలోంచి సీతమ్మ చూస్తూంది. సీతమ్మ బుగ్గలాడిస్తూంది. ఆవిడ పిడికిటినిండా చిట్టిబూర్లు చూపిస్తూనవ్వింది.

"సీతకి చిన్నప్పటినుంచీ చిట్టిబూర్లిష్టం. చిట్టిబూర్లంటే చెవికోసుకుంటుంది. రాగానే చెయ్యమంది. నాకొచ్చినట్టు చేశా..." వదినెగారన్నారు. సీతమ్మ కిటికీ లోంచి నవ్వుతూంది.

'అవును. మీ చెల్లెలికి చిట్టిబూర్లంటే చాలాయిష్టం. అందుకే రెండ్రోజులకోసారి అవే చేస్తుంది...' శివరామయ్య అన్నాడు నోట్లో వేడి చిటిబూర్ల సెగలతో–మనసులో పెట్రోలులామండే కోపశిఖలతో... ★


"ఇష్టైవిందు"—ప్రతి శుక్రవారము రేడియో సిలోన్ 41.72 మీటర్ల మీద సాయంత్రం 6-30 నుండి 6-45 వరకు విని ఆనందించండి.